

జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 87 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 08-10-2024 | పేజీలు : 5

## రాష్ట్రంలోని పరిణామాలను ప్రధానికి వివరించా

**సీఎం చంద్రబాబు**



**దిల్లీ, అక్టోబర్ 7 (జనస్వరం) :** ప్రధాని మోదీతో చర్చలు ఫలవంతంగా జరిగాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మోదీతో భేటీ అనంతరం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. పోలవరం సవరించిన వ్యయ అంచనాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. "రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రధానికి వివరించా. రాష్ట్రం ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొనే విషయాల్లో కేంద్ర మద్దతు ఉంది. అమరావతికి ప్రధాని మద్దతును అభినందిస్తున్నా" అని ఎక్స్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చంద్రబాబు సమావేశం అయ్యారు. భేటీ తర్వాత చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "ఆంధ్రప్రదేశ్ అంతటా వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో రైల్వే శాఖ రూ.73,743 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు.

ఈ ప్రాజెక్టుల ద్వారా ఏపీలో హౌరా–చెన్నై మధ్య 4 లైన్, 73 స్టేషన్ల ఆధునికీకరణ జరుగుతుంది. మరిన్ని లోకల్ రైళ్ల ను ప్రవేశపెట్టేందుకు అవకాశం ఉంటుంది. డిసెంబరు నాటికి విశాఖ కొత్త రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. విశాఖ రైల్వే జోన్ హామీ నెరవేర్చిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపాను. ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టికల్, కమ్యూటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేయడానికి భారతీయ రైల్వేతో భాగస్వామ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోంది" అని చంద్రబాబు 'ఎక్స్'లో వెల్లడించారు.




## వన్య ప్రాణుల రక్షణ మనిషి బాధ్యత

- **వసుధైక కుటుంబంలో సమస్త జీవ కోటి ఉంది**
- **పురాణాలు, వేదాలు, ఇతిహాసాలు చెబుతున్నది ఇదే**
- **మనపై ఆధారపడిన జీవుల్ని రక్షిస్తేనే మానవ మనుగడ**
- **పర్యావరణ పరిరక్షణ, వన్య ప్రాణుల సంరక్షణపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి**
- **వన్య ప్రాణి వారోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



**మంగళగిరి, అక్టోబర్ 7 (జనస్వరం) :** 'వసుధైక కుటుంబంలో సమస్త జీవ కోటికి చోటు ఉంది. వాటిలో మనిషి ఒకడు. మనకున్న సాంకేతికత, విజ్ఞానంతో ఇతర జీవ రాశుల కంటే మనం ఉన్నత దశలో ఉన్నాం. మనపై ఆధారపడిన, మనతోపాటు జీవనం సాగించే ఇతర జీవ రాశులన్నింటినీ రక్షించుకుంటేనే మనిషి సాగిస్తున్న ఈ దశ స్వచ్ఛంగా సాగిపోతుంది. ఈ మాటలనే వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు చెబుతున్నాయి' అని ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు అన్నారు. వన్య ప్రాణులు, సముద్ర జీవులు, ఇతర జీవరాశి పూర్తి మనుగడలో ఉంటేనే మనిషికి స్వచ్ఛమైన గాలి, నీరు అందుతుంది. ఇతర జీవుల మనుగడ మీద మన ఉనికి ఆధారపడి ఉందనే విషయం నిత్యం గుర్తుంచుకోవాలని సూచించారు. పర్యావరణ, వన్య ప్రాణుల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. మంగళగిరిలోని అరణ్య భవన్ లో నిర్వహించిన 70వ వన్య ప్రాణి వారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "వన్య ప్రాణుల రక్షణ అనేది మన జీవన విధానంలో భాగం కావాలి. నల్లమల చెంచులు తమ జీవన విధానంలో వణ్యప్రాణులను దేవుళ్లుగా భావిస్తారు. పెద్దపులిని పెద్దమ్మ దేవుడుగా, ఎలుగు బంటిని లింగమయ్యగా, అడవిపందిని బంగారు మైసమ్మగా, రేసుకుక్కను బవరమ్మగా కొలుస్తారు. మన వేదాలు, పురాణాల్లో సైతం మత్స్యావతారం, కూర్మావతారం, వరాహ అవతారానికి విశిష్టత ఉంది. మనతో పాటు వన్య ప్రాణుల రక్షణ, వాటికి ఇవ్వాల్సిన విలువ గురించి పురాణగాథలు చెప్పే గొప్ప విషయాలు ఇవే. సముద్ర జీవుల్ని రక్షించడానికి ప్రత్యేకంగా ఓ సంస్థ పని చేయడం నాకు ఆనందం కలిగించింది. సముద్ర తాబేళ్ల రక్షణ కోసం వారు పని చేస్తున్న తీరు ప్రశంసనీయం. వీరిలో మత్స్యకారులు ఉన్నారు. ఒకప్పుడు వలలో తాబేళ్లు పడితే, వాటిని ఒడ్డుకు తీసుకొచ్చేవారు. అలాంటి వారు ఇప్పుడు తాబేళ్లు వలలో చిక్కితే, వల కోసి మరీ వాటిని మళ్లీ సముద్రంలోకి వదిలేస్తున్నారు. వేటాడే మత్స్యకారులే ఇప్పుడు రక్షకులయ్యారు. కొన్ని అవసరాలరీత్యా మనిషి సముద్ర జీవులను వేటాడుతున్నాడు. విశిష్టమైన జాతులను మెడిసిన్ కోసమో, ఇతర అవసరాల కోసమంటూ సేకరిస్తున్నాం. అయితే సేకరించే మనిషే వాటి జాతిని పెంచేందుకు కూడా ఆలోచన చేయాలి. లేకుంటే భవిష్యత్తు తరాలకు ఈ విశిష్టమైన, అరుదైన సంపదను ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడతాయి.

**పర్యావరణ పరిరక్షణ అవసరం తెలియచెప్పండి**

భవిష్యత్తు తరాలకు బంగారం లాంటి పర్యావరణాన్ని అందించాలంటే చిన్నప్పటి నుంచే వారికి ప్రకృతి ప్రాధాన్యం, పర్యావరణ అవసరాలను తెలియచెప్పాలి. చిన్నప్పుడు రాత్రివేళ చెట్ల మీద చేయి వేయకండి అని పెద్దలు చెబితే ఎందుకు వేయకూడదు..? చెట్లు నిద్రపోతాయా అని వితండవాదన, పిడివాదన చేసేవాళ్లం. కానీ చెట్లకు కూడా ప్రాణం ఉంటుందని జగదీష్ చంద్రబోస్ వంటి మహానీయులు చెప్పారు. పర్యావరణ మూలధనం చెట్లు. వాటిని రక్షించుకొని భావి తరాలకు అద్భుతమైన పర్యావరణం, పచ్చదనం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. పర్యావరణాన్ని కాపాడాలంటే మన వంతుగా రోజువారీ వాడుతున్న ప్లాస్టిక్ క్రమంగా తగ్గించాలి. మొక్కల పెంపకం అనేది మన జీవన విధానంలో భాగం కావాలి. పిల్లలు చెప్పిన విషయాలు నన్ను కదిలిస్తాయి. కల్మషం లేకుండా మనసులో ఏముంటే అది వారు చెబుతారు. వారి సూచనలు నేను అందుకే వింటాను. ఇక్కడకు వచ్చిన విద్యార్థుల స్ఫూర్తి నాకు కొత్త ఉత్సాహం అందించింది. నా చిన్నపుడు ఎక్కడైనా పంపులో నీరు సులభంగా తాగే వాళ్లం. ఇప్పుడు ఏం తాగాలన్నా భయంగా ఉంది. నా చిన్నపుడు భవిష్యత్తులో నీరు, గాలి కొనుక్కోవాలని చెబితే నవ్వుకునేవాళ్లం. ఇప్పుడు అదే పరిస్థితి వచ్చింది. దీనికి మనమే కారణం. భావి తరాలకు ఎలాంటి ప్రకృతిని బహుమతిగా అందిస్తాము అనేది మన చేతిలో ఉంది. దానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. పిల్లలు దగ్గర నుంచి పెద్దల వరకు పర్యావరణ హితం కోసం ఆలోచించి ప్రతి పని చేయాలి. పర్యావరణాన్ని రక్షించడం అనేది రోజువారీ జీవన విధానంలో భాగం చేసుకోవాల్సిన అవసరం ఉంది" అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ పీసీసీఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్ చిరంజీవి చౌదరి, సీనియర్ అధికారులు ఎ.కె.నాయక్, ఆర్‌పి ఖజురియా, డా.శ్రీధర్, రేవతి, రాహుల్ పాండే, శాంతి ప్రియ పాండే తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న ఎగ్జిబిషన్**

పర్యావరణ, వన్య ప్రాణి సంరక్షణతోనే జీవకోటి మనుగడ సాధ్యమనే విషయాన్ని తెలియజేస్తూ అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఎగ్జిబిషన్‌ను పవన్ కళ్యాణ్ ప్రారంభించి ప్రతి గ్యాలరీని తిలకించారు. వన్య ప్రాణుల సంరక్షణ, చేపడుతున్న చర్యలపై అధికారులతో చర్చించారు. వన్యప్రాణుల విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేకంగా ఉన్న సముద్ర తాబేళ్ల బొమ్మలను ఆయన ఫోన్లో ఫోటోలు తీసుకున్నారు. సముద్ర జీవ సాక్ష్యం అనే ప్రత్యేక యాప్ ను ప్రారంభించారు.

**విద్యార్థుల ఉత్సాహం**

అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు జరిగిన వన్య ప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళగిరి ప్రాంతం పరిధిలోని స్కూళ్లలో అనేక పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపికైన విద్యార్థులకు పవన్ కళ్యాణ్ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. చిన్నప్పటినుంచే విద్యార్థులకు ప్రకృతి, వన్య ప్రాణుల సంరక్షణ గురించి తెలియజేయాలని, అది భవిష్యత్తు తరాలకు అవసరమని పవన్ కళ్యాణ్ అన్నారు. కాసేపు విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. అటవీ సంరక్షణపై చిన్నారులు వేసిన పెయింటింగ్ ఎంతో ఆకట్టుకుందని, అటవీ సంరక్షణ ప్రాముఖ్యతకు ఇది అద్దం పట్టిందని మెచ్చుకున్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకి వారి శైలిలో పవన్ కళ్యాణ్ సెల్యూట్ చేయడంతో విద్యార్థుల్లో ఉత్సాహం పొంగి పొరలింది.

### జీవితం - వి"చిత్రం"




twitter : @telugu toonz

### ఈ రోజు పంచాంగం వేళలు

**తేదీ : 08 అక్టోబర్ 2024,**

**తిథి : శుద్ధ పంచమి (ఉ.11:22వ.కు)**

**నక్షత్రం : అనూరాధ (తె.02:28వ.కు), జ్యేష్ఠ (09తా తె. 04:10 వ.కు) బ్రహ్మ ముహూర్తం : తె.04:16ల తె.05:04,**

**రాహుకాలం : మ.02:40ల నుండి సా.04:08,**

**యమగండం : ఉ.08:49ల నుండి ఉ.10:16,**

**వర్జ్యకాలం : ఉ.08:31, తె.10:26**

### ఈ రోజు నమాజ్ వేళలు

**తేదీ : 08 అక్టోబర్ 2024**

**ఫజర్ : తెల్లవారుజామున గం. 04:56**

**సూర్యోదయం : ఉదయం గం. 06:07**

**జొహర్ : మధ్యాహ్నం గం. 12:04**

**అసర్ : సాయంత్రం గం. 03:26**

**మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:00**

**ఇష : రాత్రి గం. 07:12**




జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్

ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# భారత వైమానిక దళం ఫ్లాగ్ మారింది..!

సుధీర్ఘకాలం తర్వాత భారత వైమానిక దళం ఫ్లాగ్‌ను మార్చింది. ప్రయాగ్ రాజ్‌లోని బ్రమౌలలీ సెంటర్ ఎయిర్ కమాండ్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎయిర్ ఫోర్స్ డే సందర్భంగా ఆవిష్కరించింది. వైమానిక దళాన్ని 8 అక్టోబర్ 1932లో స్థాపించారు. అయితే, 72 సంవత్సరాల తర్వాత వైమానిక దళం ఫ్లాగ్‌ను మార్చడం విశేషం, అయితే, ఎయిర్‌ఫోర్స్ ఇంతకు ముందు రాయల్ ఫోర్స్ పేరుతో పిలిచారు. ఆ తర్వాత రాయల్ ఇండియర్ ఎయిర్ ఫోర్స్‌గా నామకరణం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950లో రాయల్ అనే పదాన్ని తొలగించి ఇండియర్ ఎయిర్‌ఫోర్స్ పేరును పెట్టారు. అదే సందర్భంలో ఫ్లాగ్‌ను సైతం మార్చారు. తాజాగా మరోసారి ఎయిర్ ఫోర్స్ ఫ్లాగ్‌ను మార్చడం విశేషం. ప్రయాగ్‌రాజ్‌లో వైమానిక దళం 91వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి కొత్త జెండాను ఆవిష్కరించారు. సెంట్రల్ ఎయిర్ కమాండ్ హెడ్ క్వార్టర్స్ బమ్రౌలీలో ఏర్పాటు చేసిన ఎయిర్ ఫోర్స్ పరేడ్ తర్వాత ఎయిర్ ఫోర్స్ కొత్త జెండాను ఆవిష్కరించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (CDS) జనరల్ అనిల్ చౌహాన్ సమక్షంలో ఎయిర్ ఫోర్స్ ఫ్లాగ్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జెండాను వైమానిక దళం విలువలు, సేవలను ప్రతిబింబించేలా రూపొందించారు. ఫ్లాగ్‌ను ఆవిష్కరించిన తర్వాత పాత ఫ్లాగ్‌ను ఎయిర్ ఫోర్స్ చీఫ్‌కు అందజేశారు. ఆ ఫ్లాగ్‌ను ఎయిర్‌ఫోర్స్ మ్యూజియంలో ప్రదర్శించనున్నారు. ఆ తర్వాత కొత్త ఫ్లాగ్‌ను వైమానిక దళానికి చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ %వీఐ-17ఎ%5 వినువీధుల్లో ఎగురవేసింది. ఫ్లాగ్ పూర్తిగా నీలం కలర్‌లో ఉంటుంది. మధ్యలో జాతీయ చిహ్నంలోని మూడురంగులు వృత్తాకారంలో ఉంటాయి. ఒక జాతీయ జెండాను సైతం ఏర్పాటు చేశారు. ఎయిర్‌ఫోర్స్‌లోగోను సైతం ఏర్పాటు చేశారు.



## ఎడిటోరియల్

- internet sources

## సోమవరపు పాడులో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



**దెందులూరు, అక్టోబర్ 7 (జనస్వరం) :** తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచమంతా తెలియపరిచి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం టీడీపీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీఆర్ యుగ పురుషుడని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని సోమవారపు పాడు గ్రామంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, టీడీపీ యువ నేత మాగంటి గిరిధర్, మండల టీడీపీ అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మోతు కూరు నాని బాబు, సోమవారపు పాడు గ్రామ టీడీపీ అధ్యక్షుడు కర్రి రంగారావు స్థానిక టీడీపీ నేతలతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని చింతమనేని ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం భారీ గజమాలను ఎన్టీఆర్ విగ్రహానికి వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు డాక్టర్ పసుమర్తి మధుబాబు, ఇప్పిలి వెంకటేశ్వరరావు, గారపాటి కొండయ్య చౌదరి, సంపంగి వేణుగోపాల తిలక్, సానిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు,పూజారి శ్రీనివాసరావు, సోమవరపాడు టీడీపీ నేత సురేష్, మాజీ ఎంపీటీసీ అల్లు జ్యోతి నాగేశ్వరరావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు, విద్యా విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పెనుబోయిన మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## నాన్న

## సీరియల్

జగదాంబక్క ఊరికి చేరుకున్నారు. కాస్త దూరంలో పోలీసుల జీప్ కనిపించింది. ఆ జీప్ ని చూసి మహేష్ వెంటనే శంకర్ ని కూడా చెయ్యిపట్టి లాక్కొని ఒక ఇంటిలోకి దూరాడు. కాసేపు అక్కడే ఉన్నాడు. ఇంతలో పోలీసు జీపు వెళ్ళిన శబ్దం వినిపించి మహేష్ మెల్లగా బయటకు వచ్చి అటు ఇటు చూసాడు. ఎక్కడ పోలీసులు పోలీసుల జీపు కనిపించకపోయేసరికి శంకర్ ని కూడా తీసుకుని బయటికివచ్చాడు. ఇంతలో ఆ ఇంట్లో నుంచి ఓ పెద్దమనిషి బయటికి వచ్చి పెరడులో ఉన్న జామ చెట్టుకు ఉన్న జామకాయలు దొంగలించడానికి వచ్చారేమో అనుకుని ఎవరక్కడ అని గట్టిగా అరిచాడు. ఆ శబ్దానికి ఇంకా జోరుగా పరిగెత్తారు శంకర్ మహేష్. ఆ సమయంలో జగదాంబక్క వీధిలో కూర్చుని బియ్యంలో రాళ్ళేరుతూ ఉంటుంది. మహేష్ ని చూసి లోపలికి రండి అని శంకర్ని కూడా లోపల తీసుకెళ్ళింది. ఎవరైనా చూశారేమోనని వీధిలో అటూఇటూ చూసి, ఎవరూ చూడలేదని తలుపులు మూసి లోపలికి వెళ్ళింది. మహేష్ శంకర్ ఇద్దరూ కుర్చీలో కూర్చున్నారు. జగదాంబ వచ్చి ఇద్దరికీ నీళ్లు ఇస్తూ ఇతను ఎవరు కొత్తగా ఉన్నాడు అని మహేష్ ని అడిగింది. ఇతని పేరు శంకర్. జైలు నుంచి తప్పించుకొచ్చాడు అని శంకర్ గురించి మొత్తం చెప్పాడు మహేష్. అవునా అంటూ ఇప్పుడు ఎలాగైనా వల్లిపురం చేర్చాలా అని మహేష్ ని అడుగుతుంది. అంతలో శంకర్ అవునక్కా, నేను ఎలాగైనా మా ఊరు చేరుకోవాలి దయచేసి నాకు ఆ సహాయం చేసి పెట్టండి అని ప్రాధేయ పడుతూ అడుగుతాడు. సరే నేను ఎలాగైనా నిన్ను మీ ఊరు చేర్పిస్తాను ఈ రాత్రికే నిన్ను ఎలాగైనా తప్పిస్తాను. ప్రస్తుతానికి ఈ మురుకులు తినండి అని శంకర్కి, మహేష్కి చెరొక ప్లేటు ఇస్తుంది. కాసేపు విశ్రాంతి తీసుకో ఈలోగా మీకు భోజనం వండుతాను అని అంటుంది జగదంబక్క. వీళ్ళిద్దరూ మురుకులు తినేసి నీళ్లు తాగి కాసేపు కూర్చుంటారు. శంకర్ మాత్రం తాటి కోయ్యలను ఏటవాలుగా అమర్చి పెంకులు వేసిన ఆ ఇల్లుని చూస్తూంటాడు. ఇంతలో జగదాంబక్క వంటలు పూర్తి చేసింది. వాళ్ళిద్దరిని భోజనాలు వడ్డించింది. తినేసి చేతులు కడుక్కుంటూ "ఇక నేను బయల్దేరుతానక్క" అని మహేష్ అంటాడు. రేపు వెల్దువులే ఉండు మహేశ్ అని అంటుంది. లేదక్కా నేను వెల్తాను అని అంటే, సరేలే రాత్రికి వెళ్ళు అని వంటగదిలోకి వెళ్ళి మూడు కిలోలు మురుకులు మూటకట్టి మహేశ్ చేతికి ఇస్తూ "ఇది తీసుకెళ్ళు మన వాళ్ళందరూ తింటారు"అని ఇస్తుంది. సరే అక్కా అని దాన్ని తీసుకుని పక్కన పెట్టి "ఇతన్ని ఎలా పంపిద్దామనుకుంటున్నావ్" అని జగదాంబక్కని అడుగుతాడు. కాసేపు ఆలోచించి మొన్నేమధ్య సారంగపాణి అనే ఆయన ఒక సాధువు ఊరికి వచ్చాడు. అతనికి చెప్పి అతనితోపాటు ఇతన్ని కూడా ఎలాగైనా పంపిస్తానులే. ఎందుకంటే అతనికి అన్ని ప్రాంతాల గురించి తెలుసు. కాబట్టి అతను మాత్రమే తీసుకెళ్ళగలడు. నేను వెళ్లి ఆ సాములతో మాట్లాడేసి వస్తాను. ఈలోగా మీరు విశ్రాంతి తీసుకోండి అని వీధి చివర్లో ఉన్న రామాలయంలో కూర్చున్న సారంగపాణి అనే సాధువు దగ్గరికి వెళ్లి శంకర్ గురించి చెప్పి ఎలాగైనా అతన్ని ఈ ఊరు దాటించాలి అని చెప్తుంది. "సరే నేను రాత్రి 10:00 నుంచి 10:30 మధ్యలో బయల్దేరుతాను" అని చెప్తాడు. సరే, మీరు ఇప్పుడు మా ఇంటికి వచ్చేయండి, రాత్రికి అక్కడి నుంచే బయల్దేరండి అని జగదాంబక్క చెప్తుంది. సరే అని ఆ సారంగపాణి కూడా వాళ్ళింటికి వెల్తాడు. ఇతన్ని ఇలాగే బయటికి తీసుకెళ్తే గుర్తుపడతారేమో.. కాబట్టి అతని వేషాధారణ మార్చాలి. నువ్వు వెళ్ళి రామాలయంలో కాషాయ వస్త్రాలు వాడేసినవి పక్కన పెట్టేసుంటారు. వాటిని తీసుకునిరా అని జగదాంబక్కని పురమాయించాడు. ఆయన చెప్పినట్లుగానే వెళ్లి ఆ వస్త్రాలను శంకర్ని కట్టుకోమంటాడు. మ మీసాలు, గడ్డాలు తీసేమంటాడు. అంతే కాకుండా మొహానికి గోవింద నామాలు గీస్తాడు. పస్త్రాధారణ, వేషాధారణ అన్నీ మార్చేసరికి శంకర్ని అసలు గుర్తుపట్టలేనంతగా మారిపోయాడు. ఇప్పుడు ఎక్కడికి వెళ్ళినా గుర్తుపట్టలేరులే ఈ రాత్రికే మనం బయల్దేరుదాం అని సారంగపాణి అంటాడు.

(ఇంకా ఉంది)



రచయిత్రీ
ధాత్రి

## మండలాల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి

**- సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన వినతులు 171**

**- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



**పుట్టపర్తి, అక్టోబర్ 7 (జనస్వరం) :** సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో వచ్చిన వినతులు ప్రతి ఒక్క వినతిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చేతన్ జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 171 అర్జీలను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, డిఆర్డీఏ పిడి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు వారానికి ఒక్కరోజు అనగా శుక్రవారం హాస్టల్లో, రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వాసుపత్రులు తనిఖీలు చేసి, సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో మీ మాతృ శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్షించుకోవాలని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 9.30 నుండి 10.30 చివరి శుక్రవారాల్లో మీ మీ క్షేత్రస్థాయి పర్యటనలో సమస్యలపై రాండమైజేషన్పై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఆయా శాఖల సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశించారు. మీ మీ శాఖలలో కింద స్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసుకొని శాఖపై ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండి ముందుకు సాగాలని అధికారులను హెచ్చరించారు. వివిధ దిన పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలపై ఎప్పటికప్పుడు ఆయా శాఖల హెచ్‌డిఓలు ఖండన ప్రచురించాలని పేర్కొన్నారు. కోర్టు కేసులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సకాలంలో కౌంటర్ ఫైల్స్, అప్పీల్ దాఖలు చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి క్షేత్రస్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి శాఖలో పీఎంయు ఒక అభ్యర్థిని నియమించడం జరిగిందని, అతని ద్వారా పీజీఆర్ఎస్ వినతలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ,హౌసింగ్, పెన్షన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు, డిపిఓ, ఉపాధి పనులు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద దినసరి కూలీలకు పనులు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించకుండా పరిష్కార మార్గం చూపించాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉంటుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై 171అర్జీలు వచ్చాయి. దరఖాస్తుదారుడుకి మీ సమస్యను పరిష్కరించడం జరిగిందని ఫోను ద్వారా మెసేజ్ అందజేయాలని తెలిపారు. మీ సమస్యను ఫలానా రూల్స్ ప్రకారం తిరస్కరించడం జరిగిందని కూడా తెలపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిడబ్ల్యుఎం ఏపీడీ విజయ ప్రసాద్, ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్, ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి భాయ్, ఎల్‌డిఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, పరిశ్రమ శాఖ జీఎం నాగ రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి, ఐసిడిఎస్ అధికారి, పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, డీఈఓ మీనా, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వత్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, మైనింగ్ అధికారి భాష వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఎస్ఈపిఆర్ మురళి మోహన్, క్రీడా సాధికార సంస్థ అధికారి ఉదయ భాస్కర్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఆర్ అండ్ బి ఎస్ఈ సంజీవయ్య, ఆర్టీసీ జిఎం రవిచంద్ర, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, ఏపీ మార్క పేడ్ అధికారి గీత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందుకూరు పోస్ట్ ఆఫీస్‌లో యాక్సిడెంటల్ భీమా పాలసీ నమోదు చేసుకోవాలి

**ప్రజలకు విజ్ఞప్తి చేసిన బీపీఎం పి.ఏ.కొండల రావు**



**దేవీపట్నం, అక్టోబర్ 7 (జనస్వరం) :** 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరూ యాక్సిడెంటల్ భీమా పాలసీ నమోదు చేసుకోవాలని ఇందుకూరు పోస్టల్ బ్రాంచ్ బీపీఎం, పిఏ కొండల రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్రాంచ్ బీపీఎం, పి.ఏ.కొండలరావు మాట్లాడుతూ మండలంలోని ఇందుకూరు గ్రామపంచాయితీ అయినా ఇందుకూరు గ్రామంలో ఉన్న పోస్ట్ ఆఫీస్‌లో యాక్సిడెంటల్ భీమా పాలసీ నమోదు కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని 8 మంది యాక్సిడెంటల్ భీమా పాలసీ నమోదు చేసుకున్నరన్నారు. ఈ యక్సిడెంటల్ ప్రమాద భీమా పాలసీ నమోదు చేసుకునే వారికి 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలు కల్గిన ప్రతి ఒక వ్యక్తి సంవత్సరానికి రూ.555లు యాక్సిడెంటల్ భీమా పాలసీ నమోదు చేసుకుంటే శాశ్వత వైకల్యం, ప్రమాదవశాత్తు అంగచ్చేదం పక్షవాతం వచ్చిన, లేదా యాక్సిడెంటల్ డెత్ జరిగిన రూ.10 లక్షలు నామిని అకౌంట్‌లో జమచేయటం జరుగుతుందన్నారు. అలాగే సంవత్సరానికి ఒక వ్యక్తి రూ.355లు ప్రమాద భీమా పాలసీ నమోదు చేసుకుంటే అనుకోకుండా ప్రమాదంలో డెత్ జరిగితే రూ.5 లక్షలు, శాశ్వత వైకల్యం జరిగితే రూ.10 లక్షలు నామిని అకౌంట్‌లో జమచేయటం జరుగుతుందన్నారు. ఈ యాక్సిడెంటల్ ప్రమాద భీమా పాలసీకి అప్లై చేసుకునేవారు అభ్యర్థి ఆధార్ కార్డ్, నామిని ఆధార్ కార్డ్, ఆధార్ కార్డ్‌కి లింక్ అయిన ఫోన్ నెంబర్ ఫోన్‌ను తప్పని సరిగా తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కొండ దొరల సంఘం జిల్లా నాయకులు యలగాడ నాగేశ్వరరావు, ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, దేవీపట్నం బీజేపీ మండల అధ్యక్షుడు కారం రామన్న దొర, మురదా బాపా మణి, కానూరి రామకృష్ణ, టెంకి రాంబాబు, ములపర్తి ఈశ్వర్ దొర, రెల్లి భవానీ శంకర్, మేక సత్యం, ఈరేటి సుధాకర్, కొట్టెం లక్ష్మణ్, టేంకి శ్రీను, కానూరి గోర్రాజు, యరబండి ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్క దేవతల ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఓడి చెరువు, అక్టోబర్ 7 (జనస్వరం) :** దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ సోమవతి అక్కదేవతుల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒడిసి మండలం కేంద్రంలో దాదిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న సోమవతి నది ఒడ్డుకు వెలసిన శ్రీ అక్క దేవతల ఆలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా పూజరి వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు, భక్తులు పాల్గొన్నారు.

## వైసీపీ అనుచరులకు ప్రోటోకాల్ ఏంటి..?


**- ఐపీఎస్, ఐఏఎస్ అధికారులకు కూడా ఆ మర్యాదలు చేయని ఈఓ**

**- వైసీపీ నాయకులతో ఏమేమి లావాదేవీలు ఉన్నాయో**

**- ఈఓ కుటమిని భ్రష్టు పట్టిచ్చేలాగా ప్రవర్తిస్తున్నారు**

**- 47వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్**

**విజయవాడ, అక్టోబర్ 7 (జనస్వరం) :** ఇంద్రకీలాద్రిపై దసరా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్న వేళ ఈఓ చర్యలు కొత్త వివాదానికి తెర లేపాయి. విషయం తెలుసుకున్న 47వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ దేవాలయ ఈఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల ప్రకారం ఆదివారం జరిగిన వైసీపీ సాధారణ నాయకులకు కాకుండా 20 మంది అనుచరులకి ప్రోటోకాల్ దర్శనం కల్పించినట్లు సమాచారం. ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ ఒక ఐపీఎస్, ఐఏఎస్ అధికారులకు కూడా మర్యాదలు చేయని ఈఓ.. వైసీపీ నాయకుల అనుచరులకు చేస్తుంటే.. వైసీపీ నాయకులతో ఏమేమి లావాదేవీలు ఉన్నాయో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు. కూటమిలో ఉన్న కార్యకర్తలే గాని నాయకులే గాని డబ్బులతో టికెట్టు కొనుక్కొని లైన్‌లో వెళ్లే ఆచారాన్ని ముందుకు తీసుకెళ్తుంటే ఈఓ మాత్రం కుటమిని భ్రష్టు పట్టించే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ విషయంపై జనసేన పార్టీ తరపు నుంచి దేవాదాయ శాఖ మంత్రి దీని మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.




**CERTIFICATES ARE LOST**

My name is **KONDAPALLI SRINIVASA RAO** from OMMANGI village, Prattipadu Mandal, Kakinada District. Yesterday while travelling in Samarlakota from Prattipadu by bus. I lost my ORIGINAL Certificates of Educational Qualifications **SSC, Inter, MPHW(M), Degree, PG, B.Ed, PGDCRS** and other certificates are included in it. Those found

**Please Contact : 9658585566**

జనస్వరం www.janaswaram.com తెలంగాణ

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి



**భైంసా, అక్టోబర్ 7 (జనస్వరం) :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అంజి కుమార్ రెడ్డి ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పిలుపు కొరకు సోమవారం వాటోలి గ్రామంలో పట్టభద్రుల ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకునే కార్యక్రమం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తలొడ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ 2021 సంవత్సరం ముందు డిగ్రీలు పూర్తి చేసుకున్న వారు ప్రతి ఒక్కరు పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలో వచ్చిన వెంటనే లక్షల ఉద్యోగాలు ప్రకటిస్తామని జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీలు ఇస్తూ అధికారంలో వచ్చింది. పది నెలలు గడిచిన కూడా ఏ నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇచ్చిన దాఖలాలు లేవని, తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. వెంటనే నిరుద్యోగ భృతి ప్రకటించాలని ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమ మండల ఇంచార్జ్ ఆకాష్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ సచిన్, సీనియర్ నాయకులు గంగాధర్ అడ్వకేట్, గణేష్, జగత్ పటేల్, సాయినాథ్, దత్తు పటేల్, రవి, రమేష్ పటేల్, నాగేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన కార్యక్రమంలో నాగేష్ ముదిరాజ్



**హైదరాబాద్, అక్టోబర్ 7 (జనస్వరం) :** శ్రీ దుర్గా అమ్మ వారి అన్నప్రసాద కార్యక్రమం నగేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాంనగర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు నాగులు యాదవ్ ఇంకా జెమినీ కాలనీ గోపాల్ గంగపుత్ర, మహేష్‌కు బీఆర్ఎస్ తెలిపిన నాయకుడు నగేష్ ముదిరాజ్ దసరా నవరాత్రుల శుభకాంక్షలు తెలిపారు.

## దమ్మ చక్ర పరివర్తన దివాస్‌కు రండి

**- కలెక్టర్ ఎస్పీ కి ఆహ్వాన పత్రిక**

**- అందజేసిన కమిటీ సభ్యులు**





**నిర్మల్, అక్టోబర్ 7 (జనస్వరం) :** భారత రాజ్యాంగం రచయిత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ లక్షలాది మంది ప్రజలతో కలిసి మహారాష్ట్రలోని నాగపూర్‌లో 1956 అక్టోబర్ 14న విజయదశమి రోజున బౌద్ధమతం స్వీకరించారు. నాటి నుంచి ఆ రోజును దేశమంతటా 'ధమ్మ చక్ర పరివర్తన దివస్‌గా దళిత ప్రజలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఈ నెల 12న భైంసాలో జరిగే 68 ధమ్మ చక్ర పరివర్తన దివాస్ భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు కలిసి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా పోలీస్ అధికారి జానకి షర్మిలా మర్యాదపూర్వకంగా కలసి భైంసాలో జరిగే పూజ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానం పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ఉపాధ్యక్షులు గంగాధర్ దగ్డే, న్యాయ సలహాదారులు ప్రసంజిత్ అగ్రే, దేవిదాస్ హస్డే, గిరిధర్ జంగ్మ, ప్రభాకర్ గడ్పాలె, ఉపాద్యాయులు ధర్మాజీ చందనే, రాజారాం దాసరి, లక్ష్మణ్ జాడే, గంగాధర్ దగ్డే, ఆనంద్ రావు బోతే.అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



**భైంసా, అక్టోబర్ 7 (జనస్వరం) :** పట్టణంలోని మైసమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం 8.30 నిమిషాలకు హారతి కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని మాత ఆశీస్సులు తీసుకొన్నారు. ప్రతి ఒక్కరు ధర్మం కోసం దేశం కోసం పనిచేయాలని బాలాజీ సూత్రావే తెలిపారు. అందరూ ఒక్కటే సనాతన హిందూ ధర్మం గురించి ప్రతి ఇంట్లో భగవద్గీత గురించి పిల్లలకు తెలియజేయాలని, ధర్మం రక్షణ కోసం ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలన్నారు. ధర్మరక్షణ కోసం బండి సంజయ్, రాజా సింగ్ తమ కుటుంబాలకు త్యాగం చేసి హిందూ ధర్మం కోసం పని పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యేను కలిసిన సీఐ, ఎస్సైలు



**మణుగూరు, అక్టోబర్ 7 (జనస్వరం) :** మండల కేంద్రంలోని ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును అశ్వాపురం మండల సీఐ అశోక్ రెడ్డి, కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై షేక్ సైదా రహూఫ్‌లు మర్యాద పూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**భైంసా, అక్టోబర్ 7 (జనస్వరం) :** తెలంగాణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 9 రోజుల పాటు 9 నైవేద్యాలతో బతుకమ్మ సందడి నెలకొంటుంది. 9 రోజులపాటు రోజుకు ఒక రకమైన నైవేద్యాన్ని బతుకమ్మకు సమర్పిస్తారు. మొక్కజన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు తొమ్మిది రోజులు బతుకమ్మకు నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువకులు, యువతులు పాల్గొంటారు. కానీ చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ నాడు మాత్రం నైవేద్యాన్ని మహిళలే తయారు చేస్తారు. ఈ సందర్భంగా కోతుల్ గాం గ్రామంలో సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఎంగిలి పూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానే బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ, సద్దుల బతుకమ్మ, తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు చెరువులో నిమజ్జనం చేస్తారు.

## హైదరాబాద్‌లో విస్తరించిన ఐస్ప్రౌట్

iSprout Inspiring Workspaces

**హైదరాబాద్, అక్టోబర్ 7 (జనస్వరం) :** మేనేజ్డ్ ఆఫీస్ స్పేస్ పరిశ్రమలోని ప్రముఖ సంస్థలలో ఒకటైన ఐస్ప్రౌట్, ఎస్ఏఎస్ఐ టవర్, మినాస్‌లోని ఐస్ప్రౌట్ టవర్, ట్రెండ్‌సెట్ జయభేరి కనెక్ట్‌లో అదనంగా 1 మిలియన్ చదరపు అడుగుల ప్రీమియం వర్క్‌స్పేస్‌ను లీజుకు ఇవ్వడం ద్వారా హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించింది. ఈ విస్తరణ నగరంలో ఐస్ప్రౌట్ యొక్క మొత్తం నిర్వహణ స్థలాన్ని 1.7 మిలియన్ చదరపు అడుగులకు తీసుకువస్తుంది, ఉత్పాదకత, ఆవిష్కరణ, సహకారానికి అనుగుణంగా వినూత్నమైన, ఆధునిక పని వాతావరణాలను అందించడంలో కంపెనీ నిబద్ధతను ఇది నొక్కి చెబుతుంది. కార్యకలాపాలను ప్రారంభించినప్పటి నుండి, ఐస్ప్రౌట్ వర్క్‌స్పేస్‌లను అభివృద్ధి చేయటంలో ముందంజలో ఉంది, స్టార్టప్‌ల నుండి పెద్ద సంస్థల వరకు అన్ని పరిమాణాల వ్యాపారాలకు సౌకర్యవంతమైన, విస్తరించ తగిన పరిష్కారాలను అందిస్తోంది. వృద్ధి, శ్రేష్ఠత కోసం అన్వేషణలో, ఐస్ప్రౌట్ 2025 నాటికి హైదరాబాద్‌లోని కీలక ప్రాజెక్ట్‌లలో వర్క్‌స్పేస్‌ను విస్తరిస్తుంది. పెంచుతుంది, ఇది ప్రీమియం మేనేజ్డ్ ఆఫీస్ స్పేస్ మార్కెట్‌లో ఐస్ప్రౌట్ యొక్క నాయకత్వ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది. ఐస్ప్రౌట్ సహ వ్యవస్థాపకులు, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ శ్రీనివాస్ తీర్థాల మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో 1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంతో మా కార్యకలాపాలను బలోపేతం చేయడం మాకు సంతోషంగా ఉంది. ఈ విస్తరణ వ్యూహాత్మక వృద్ధిలో భాగం పెరుగుతున్న సౌకర్యవంతమైన కార్యాలయ పరిష్కారాల డిమాండ్‌ను తీరుస్తుంది" అని అన్నారు. ఈ విస్తరణపై హర్షం వ్యక్తం చేసిన, ఐస్ప్రౌట్ సహ వ్యవస్థాపకురాలు, సీఈఓ సుందరి పాటిబండ్ల మాట్లాడుతూ "ఐస్ప్రౌట్ వద్ద, నిపుణుల కోసం వృద్ధి, ఎదుగుదలను ప్రోత్సహించే వాతావరణాన్ని సృష్టించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. హైదరాబాద్‌లోని కొత్త వర్క్‌స్పేస్‌లు అధునాతన సాంకేతికత, భద్రతా చర్యలతో కూడిన అత్యాధునిక మౌలిక సదుపాయాలను ప్రదర్శిస్తాయి. ఈ ఆధునిక వర్క్‌స్పేస్‌లు వ్యక్తులు తమ వృత్తిపరమైన ప్రయాణాలలో అభివృద్ధి చెందడానికి రూపొందించబడ్డాయి. శ్రామిక శక్తి అవసరాలు అభివృద్ధి చెందుతూనే ఉన్నందున, నేటి డైనమిక్ పని వాతావరణం డిమాండ్‌లకు అనుగుణంగా పరిష్కారాలను స్వీకరించడానికి, అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్న మాజీ ఎమ్మెల్యే



**భైంసా, అక్టోబర్ 7 (జనస్వరం) :** దేశవ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. పల్లె పట్టణం ఊరూ వాడా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో దుర్గామాత విగ్రహాలు కొలువుదీరాయి. భక్తులు ఎంతో నియమ నిష్ఠలతో అమ్మవారిని పూజిస్తున్నారు. చాలా మంది ఈ నవరాత్రుల సమయంలో ఉపవాసం కూడా ఉంటారు. దీనివల్ల అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం తమ కుటుంబంపై ఉంటుందని విశ్వసిస్తారు.ఈ సందర్భంగా దేగాం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ ఉదయం గ్రామంలోని ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యంగా సుఖశాంతులతో ఉండేటట్టు దీవించమ్మ అని పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఎంపీడబ్ల్యూల సమస్యలపై వినతిపత్రం అందజేత



**అశ్వాపురం, అక్టోబర్ 7 (జనస్వరం) :** తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు, మండలంలోని 24 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల (ఎంపీడబ్ల్యూ) సమస్యలపై మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) ముత్యాలరావుకి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో ప్రధానంగా, 24 గ్రామపంచాయతీలలోని కొంతమంది ఎంపీడబ్ల్యూలకు మాత్రమే యూనిఫార్ములు, శానిటేషన్ కిట్లు అందజేయడం జరుగుతుందని, ఈ విధంగా కాకుండా, మండలంలోని అన్ని ఎంపీడబ్ల్యులకు యూనిఫార్ములు, శానిటేషన్ కిట్లు, ఐడీ కార్డులు సమానంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను పరిష్కరించే విషయంలో ఎంపీఓ ముత్యాలరావు సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గద్దల శివ కృష్ణ, కార్యదర్శి పల్లె రమేష్, ఉపాధ్యక్షులు బండ్ల జలేందర్, సభ్యులు చంద్రశేఖర్, లక్ష్మణ్, నాగరాజు, రాము, వెంకన్న, యాకయ్య, రమేష్, శ్రీను, సందీప్, నరేష్, నరసింహారావు, జపయ్య, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే కందికుంట పరామర్శ



**తనకల్లు, అక్టోబర్ 7 (జనస్వ రం) :** మండల పరిధిలోని సింగిరి వాండ్లపల్లి గ్రామంలో కొద్ది రోజులు క్రితం మృతి చెందిన టీడీపీ కార్యకర్త నాగరాజు మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట వరప్రసాద్ మృతుని ఇంటికి వెళ్లి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024'ని ప్రకటించిన ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్

**హైదరాబాద్, అక్టోబర్ 7 (జనస్వరం) :** దసరా, దీపావళి వంటి పండుగల సీజన్‌లో కస్టమర్లకు మరింత ఆనందం తీసుకురావటానికి ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ కొత్త ప్రమోషనల్ స్కీమ్ 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024'ని ప్రారంభించింది. ఈ ఆఫర్ అక్టోబర్ 1 నుండి నవంబర్ 14 వరకు 45 రోజుల పాటు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో అందుబాటులో ఉంటుంది. ఈ ప్రాంతాలలో 100 మంది వినియోగదారులు ప్రతిరోజూ 1- గ్రాము బంగారాన్ని గెలుచుకునే అవకాశాన్ని కలిగి ఉండటంతో పాటుగా బంపర్ డ్రాలో పాల్గొనే అవకాశాన్ని కూడా పొందుతారు. 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024' లో పాల్గొనాలనుకునే కస్టమర్‌లు ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ రెండు 1-లీటర్ పౌచ్‌లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వారు పోటీలో పాల్గొనటానికి ఈ దిగువ విధంగా చేయాల్సి ఉంటుంది:

- కొనుగోలుతో పాటుగా అందించిన కార్డ్‌ను స్క్రాచ్ చేయడం.
- స్క్రాచ్ కార్డ్‌లోని క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయాల్సి ఉంటుంది.
- ప్రోగ్రామ్ మైక్రోసైట్‌లో వారి మొబైల్ నంబర్, పేరు, నగరం, రాష్ట్రాన్ని వెల్లడించాల్సి ఉంటుంది.
- వారి మొబైల్ నంబర్‌కు పంపబడిన ఓటీపీ ద్వారా వారి వివరాలను ధృవీకరించడం

ప్రమోషనల్ స్కీమ్ వ్యవధిలో, ప్రతి రోజూ 100 మంది లక్కీ కస్టమర్‌లు 1 గ్రాము బంగారు నాణెం పొందుతారు, విజేతలకు వాట్సాప్ సందేశాలు, ఎస్ఎంఎస్ లేదా ఫోన్ కాల్‌ల ద్వారా అది తెలియజేయబడుతుంది. విజేతల జాబితా ప్రతిరోజూ www.freedomconsumeroffer.com వెబ్‌సైట్‌లో ప్రచురించబడుతుంది.




ప్రమోషనల్ స్కీమ్ ముగిసే సమయానికి, ఐదుగురు అదృష్టవంతులైన విజేతలకు 50 గ్రాముల బంగారు నాణెం, 10 మంది విజేతలు 10 గ్రాముల బంగారు నాణెం అందుకుంటారు. పథకం ముగిసిన తర్వాత బంపర్ లక్కీ డ్రా విజేతలు ప్రకటించబడతారు. విజేతల పేర్లు వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయబడతాయి. జెమినీ ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ, "ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ వద్ద, మా కస్టమర్‌లకు ఆరోగ్యకరమైన అవకాశాలను అందించటానికి మేము కట్టుబడి ఉన్నాము. పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాకుండా గుండె ఆరోగ్యానికి తోడ్పడే నూనెలను అందించడం ద్వారా ఆరోగ్యకరమైన వంట అలవాట్లను ప్రేరేపించడం మా లక్ష్యం. ఈ పండుగల సీజన్‌కు ఉత్సాహాన్ని జోడించడానికి, మా అభిమానులకు బహుమతులను చేయడానికి, మేము 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024'ని పరిచయం చేసాము. ఈ పరిమిత-కాల ప్రమోషన్ కస్టమర్‌లకు ప్రతిరోజూ బంగారు నాణేలను గెలుచుకునే అవకాశాన్ని అందిస్తుంది, అదే సమయంలో, ఈ పండుగ సీజన్‌లో ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఆరోగ్య ప్రయోజనాలను ఆస్వాదిస్తూ రుచికరమైన వంటకాలను ఆస్వాదించే అవకాశం అందిస్తుంది" అని అన్నారు. ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ విటమిన్లు ఏ, డీతో సమృద్ధి చేయబడినది. దీనిలో సహజంగా లభించే విటమిన్ ఈ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇది మొత్తం కుటుంబానికి ఆరోగ్యకరమైన ఎంపిక. ఫ్రీడమ్ అనేది సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్రముఖ బ్రాండ్, ప్రస్తుతం భారతదేశంలో సన్‌ఫ్లవర్ ఆయిల్ కేటగిరీలో మార్కెట్ వాటా ప్రకారం నంబర్ 1 స్థానంలో ఉంది.

# సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం వైఫల్యం

- వందరోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు
- వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు, పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి





**చింతపల్లి, అక్టోబర్ 7 (జనస్వరం) :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం ఆమె చింతపల్లి, జీకే వీధి ఎంపీపీలు కోరాబు అనూష దేవి, బోయిన కుమారి లతో కలిసి చింతపల్లి రంగ సెంటర్ లో ఏర్పాటు చేసిన దుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం స్థానిక ఎంపీపీ అనూష దేవి నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సీఎం చంద్రబాబు తన నలభై ఏళ్ల అనుభవాన్ని ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ఉపయోగిస్తున్నారని, ప్రభుత్వ హామీల నుండి ప్రజలను పక్కదోవ పట్టించేందుకు తిరుపతి లడ్డు వ్యవహారం తీసుకొచ్చారన్నారు. ఎన్నికల సమయంలో వాలంటరీలకు పదివేలు జీతం ఇస్తామన్న చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత వాలంటరీ వ్యవస్థపై ఎటూ తేల్చలేక నాలుగు నెలలుగా తాత్సారం చేస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో వాలంటరీలు అందించిన సేవలను దేశమంతా కొనియాడిందని, వాలంటరీ వ్యవస్థ లేక మొన్న జరిగిన విపత్తులో ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేయలేదని, విపత్తు బాధితుల గుర్తింపులో పారదర్శకత జవాబుదారీతనం లోపించిందన్నారు. తల్లికి వందనం, రైతు భరోసా వంటి పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలు, యువతి యువకులపై అనేక దాడులు జరుగుతున్నప్పటికి ప్రభుత్వం శాంతి భద్రతలు పటిష్టంగా అమలు చేయడంలో విఫలమైందని వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఎంపీటీసీ సభ్యులు ధారలక్ష్మి, జయలక్ష్మి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి తదితరులు పాల్గొన్నారు.

## దేవుని విగ్రహాల చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

**చోరీ కాబడిన విగ్రహాలు స్వాధీనం**



**అమడగూరు, అక్టోబర్ 7 (జనస్వరం) :** రెండు నెలల క్రితం ఆగష్టు 27న మండలంలోని తుమ్మల కొండపైన వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహం, పద్మావతి అమ్మవారి పంచలోహ విగ్రహం, వెండి గొడుగు ఒకటి, వెండి ముఖ కవచం చోరీకి గురయ్యాయి. ఎస్పీ ఆదేశాల మేరకు, డీఎస్పీ ఉత్తర్వుల మేరకు పుట్టపర్తి పట్టణ సీఐ సమాచారం మేరకు ఆమడగూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, స్టేషన్ సిబ్బంది హెడ్-కానిస్టేబుల్ పి.సూర్యనారాయణ, కానిస్టేబుళ్లు ఏ.విజయ భాస్కర్, ఏ.తాజ్ సిబ్బంది కలిసి వెంకటనారాయణపల్లి క్రాస్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా కొత్త నిడిమామిడి గ్రామానికి చెందిన నగిరిగిరి గంగరాజు ,ప్రస్తుతం ఓడి చెరువు మండలం మామిళ్ల కుంట్లపల్లి గ్రామం.అదేవిదంగా ధర్మవరం రూరల్ మండలం ఎలక్కుంట్ల గ్రామానికి చెందిన చెడిపోతుల నాగరాజులను అరెస్టు చేసి చోరీకి గురైన విగ్రహాలను, వెండి వస్తువులను స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం కదిరి కోర్టుకు పంపినట్లు తెలిపారు.

## ధర్మవరం రూపు రేఖలను మార్చే హ్యాండ్లూమ్ క్లస్టర్

- ఏర్పాటుకు సత్వర చర్యలు
- కేంద్రానికి ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వినతి



**ధర్మవరం, అక్టోబర్ 7 (జనస్వరం) :** శతాబ్దాలుగా చేనేత రంగానికి ముఖ్యంగా పట్టు చీరెల ఉత్పత్తికి ప్రసిద్ధి గాంచిన తన స్వంత నియోజకవర్గం ధర్మవరంలో "హ్యాండ్లూమ్ క్లస్టర్" ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలని కేంద్ర జౌళి, చేనేత శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను తన లేఖతో జతపర్చానని, దానిని పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు.అత్యుత్తమ నాణ్యతతో కూడిన చేనేత, పట్టు చీరెల తయారీ నిపుణులకు ధర్మవరం పుట్టినిల్లని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. నియోజకవర్గానికి తాను శాసన సభ్యునిగా ప్రాతినిధ్యం వహించటం యాదృచ్ఛికమని తెలిపారు. ఆధునిక యాంత్రిక యుగంలో పవర్లూమ్స్ విపరీతంగా పెరిగిపోతుండటంతో ధర్మవరం సంప్రదాయ పట్టు చీరెల తయారీ రంగం అనేక సవాళ్ళను ఎదుర్కొంటోందని, దీంతో ఈ రంగంపై ఆధారపడిన వారి ఆదాయం గణనీయంగా తగ్గిపోతూ వారు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సవాళ్ళ ఊబిలో చిక్కుకున్న ధర్మవరం చేనేత, పట్టు చీరెల ఉత్పత్తి రంగాన్ని గాడిలో పెట్టేందుకు తాను పంపుతున్న డీపీఆర్‌లో పలు ప్రతిపాదనలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 28, 500 కుటుంబాలు, ప్రత్యేకంగా ధర్మవరం ప్రాంతంలో 12,800 కుటుంబాలు ఈ రంగంపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నాయని, చేనేత కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుని వారి జీవితాలను చక్కదిద్దేందుకు ఈ రంగంలో తగిన పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు తాను ప్రతిపాదించిన చర్యలు ఉపయోగపడతాయని మంత్రి తన లేఖలో పేర్కొన్నారు. దాదాపు రూ.30 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదిస్తున్న ధర్మవరం హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటులో 80 శాతం మేర నిధులు (సుమారు రూ.24 కోట్లు) కేంద్రం భరిస్తే, మిగిలిన 20 శాతం నిధులు (రూ.6 కోట్ల) ను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని లేఖలో వివరించారు. ప్రతిపాదిత హ్యాండ్లూమ్ క్లస్టర్‌తో అనేక ప్రయోజనాలున్నందున ఈ డిపిఆర్‌ను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రికి మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## చింతపల్లి తహశీల్దార్‌గా రవికుమార్ బాధ్యతలు స్వీకరణ



**చింతపల్లి, అక్టోబర్ 7 (జనస్వరం) :** రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దర్లు బదిలీల్లో భాగంగా చింతపల్లి తహశీల్దార్‌గా బి రవికుమార్ బదిలీపై వచ్చారు. సోమవారం చింతపల్లి తహశీల్దార్‌గా రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను స్థానిక మండల డిప్యూటీ తహశీల్దార్ గిడ్డి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రెవిన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ సాగిన చిన్నయ్య పడాల్, ఆర్ఐ మొట్టడం కృష్ణమూర్తి, వీఆర్వోలు ఎస్వీ రమణమ్మ, సత్యమణి, డి భారతి, పి చిరంజీవి, వి శ్రీనివాస్‌లు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ శాఖ సిబ్బందితో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నుంచి ప్రజలకు తమ శాఖ ద్వారా అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అన్ని శాఖల ఉద్యోగులతో సమన్వయంతో పనిచేస్తానని, సహచర ఉద్యోగులు విధులలో తనకు సహాయ, సహకారాలు అందించాలన్నారు. ఇప్పటివరకు ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన టి రామకృష్ణ అల్లూరి జిల్లా జీకే వీధి మండలం తహశీల్దార్‌గా బదిలీపై వెళ్లనున్నారు. బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతుల చేపట్టిన బోడపాటి శివదత్



**విజయవాడ, అక్టోబర్ 7 (జనస్వరం) :** ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పౌర సరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్ సమక్షంలో సోమవారం స్థానిక కానూరు పౌర సరఫరాల కేంద్ర కార్యాలయంలో పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్‌గా బోడపాటి శివదత్ ప్రమాణ స్వీకారం చేశారు.

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా ఎస్పీ వి.రత్న**



**పుట్టపర్తి, అక్టోబర్ 7 (జనస్వరం) :** ప్రజా సమస్యల ప్రజా వేదికలో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి వచ్చిన 32 అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భూ-ఆస్థివివాదాలు, ఆన్లైన్ మోసాలు, గొడవలు ఇతర సమస్యలపై ఫిర్యాదు దారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్త వాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు తీసుకొని న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 32 ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బీ సీఐ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎస్బీ ఎస్ఐ ప్రదీప్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద ఖైదీలకు సాధికార కమిటీ అమలపై జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



**పుట్టపర్తి, అక్టోబర్ 7 (జనస్వరం) :** పేద ఖైదీలకు సాధికార కమిటీ అమలపై జిల్లా స్థాయి కమిటీ చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు పేద ఖైదీలకు సాధికార కమిటీ అమలపై జిల్లా కమిటీ ఏర్పాటుపై సభ్యుల ఎంపికపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూహెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ, భారత ప్రభుత్వం పేద ఖైదీలకు మద్దతు కోసం ఒక పథకాన్ని రూపొందించిందని, దాని ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందని పేర్కొన్నారు. తమపై విధించిన జరిమానా చెల్లించలేక లేదా ఆర్థిక ఇబ్బందుల కారణంగా బెయిల్ పొందలేక జైళ్ల నుంచి విడుదల కాలేకపోతున్న పేద ఖైదీలు. ఇందుకు అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.పేద ఖైదీలకు ఆసరా పథకం అమలు కోసం మార్గదర్శకాలు, ప్రామాణిక కార్యాచరణ ప్రక్రియ కూడా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి జిల్లాలో సాధికార కమిటీని ఏర్పాటు చేయవచ్చు. జిల్లా కలెక్టర్ (డీసీ) జిల్లా మేజిస్ట్రేట్ (డిఎం), కార్యదర్శిని కలిగి ఉంటుంది. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సూపరింటెండెంట్ సంబంధిత జైలు, జిల్లా జడ్జి నామినీగా సంబంధిత జైలు ఇంచార్జి న్యాయమూర్తి, కమిటీలు సభ్యులుగా ఉంటారని, కమిటీలకు సభ్యులుగా నియామకాలు త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి రవి శంకర్ రెడ్డి, జిల్లా జైలు అధికారి ఇంచార్జ్, జిల్లాలోని జైల అధికారులు బ్రహ్మానంద రెడ్డి, అంజ నాయక్, శ్రీనివాసరావు, వాసుదేవరెడ్డి, రామాంజనేయులు, చంద్రకళ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అక్రమంగా ఆక్రమించిన భూమిని కాపాడండి



**పుట్టపర్తి, అక్టోబర్ 7 (జనస్వరం) :** మడకశిర మండల పరిధిలోని నెమలి గుట్ట కాలనీకి చెందిన ఈశ్వర్ అనే వ్యక్తి సర్వే నెంబరు 462 నేను నివసిస్తున్న ఇంటి ప్రక్కన శ్రీరాములు తండ్రి లేట్ నరసింహులు, రాజశేఖర్ తండ్రి డ్రైవర్ నాగప్ప అనే వ్యక్తులు ప్రభుత్వ భూమి ఐదు సెంట్ల స్థలాన్ని ఆక్రమించడమే కాక, తన కుటుంబంలో ఎవరు చనిపోయిన కూడా ఆక్రమించిన ప్రభుత్వ భూమిలో పూడ్చిపెట్టి సమాధులు కడుతూ చుట్టు ప్రక్కల ఉన్న నివాస ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తు న్నాడు. ఈ విషయమై ఉన్నదా ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించుకున్న కూడా ఎవరు స్పం దించుకోకపోవడంతో సోమవారం ప్రజల పరిష్కార ప్రజావేదికకి,పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం ఎస్పీ కార్యాలయంలో అర్జి ఇచ్చానని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు దీనిపై సమగ్ర విచారణ జరిపి, కాలనీ వాసులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## జర్నలిస్టును లారీతో గుద్దించిన లారీ ఓనర్ రెడ్డి శ్రీను

- అక్రమ ఇసుక తరలింపు బట్టబయలు అవుతుందనే భయంతోనే దుర్ఘటన
- సంఘటనా స్థలానికి చేరుకున్న రైటర్, హెూంగార్డ్.
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం



**అమలాపురం, అక్టోబర్ 7 (జనస్వరం) :** ఉప్పలగుప్తం మండలం పెదగాడవల్లి వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ ఏపీ37టీఈ0777 నెంబర్ గల లారీకి మాస్టర్, రిపోర్టర్ మందపాటి వెంకటరమణను గుద్దించి స్పీడ్‌గా ముందుకు వెళ్లి పోయిన లారీ డ్రైవర్ క్లీనర్ దెబ్బలు తగిలి బండితో సహా పడిపోయిన రిపోర్టర్ వెంకటరమణ లేవదీసిన జిల్లా రిపోర్టర్లు బొంతు శేఖర్, రత్నం, రమణను బండిపై ఎక్కించుకుని గుద్దేసి వెళ్లిపోతున్న లారీ ముందుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేయగా లారీ డ్రైవర్ ముగ్గురు రిపోర్టర్‌ల పైకి దూసుకు రావడంతో పక్కకి వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే 100కి డయల్ చేయడంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లారీ గుద్ది వెళ్లిన ఘటనలోని బండిని పరిశీలించి వారి వెనకనే వచ్చిన అక్రమ ఇసుకను తరలిస్తున్న వారితో మాట్లాడుకుని రైటర్, హెూంగార్డ్‌లు కనీస మానవత్వం కూడా లేకుండా దెబ్బ తగిలిన జర్న లిస్టును పట్టించుకోకుండా గుద్ది వెళ్లిపోయిన లారీని ఆపే ప్రయత్నం కూడా చేయకుండా స్టేషన్కు వచ్చి కంప్లైంట్ ఇమ్మని చెప్పి అక్కడ నుంచి వెళ్లిపోయిన వైనం విచారించదగ్గ విషయం.

## డ్రిప్ పరికరాలను సద్వినియోగం చేసుకోండి



**వేముల, అక్టోబర్ 7 (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం రైతు సోదరులకు సబ్సిడీ ద్వారా అందించే డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలను మండలంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వేముల మండల వ్యయసాయ అధికారి వి.చెన్నారెడ్డి అన్నారు. సోమవారం మేఘ కంపెనీ ఆధ్వర్యంలో సబ్సిడీ ద్వారా అందిస్తున్న డ్రిప్ పరికరాలను రైతులకు వేముల మండల వ్యయసాయ అధికారి వి.చెన్నారెడ్డి, మేఘ కంపెనీ ప్రతినిధి చల్లా సునీల్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సూక్ష్మ సేద్య పరికరాలను సబ్సిడీ ద్వారా అందిస్తుందని, కావాల్సిన రైతులు స్థానిక ఆర్ఎస్‌కె వద్ద సంప్రదించాలని, 5 ఎకరాల వరకు 90 శాతం, 5 ఎకరాల నుంచి 10 ఎక రాల వరకు 70 శాతం, 10 ఎకరాల పైన పొలం ఉన్న రైతులకు 50 శాతం సబ్సిడీ ద్వారా డ్రిప్ పరికరాలను కంపెనీలు అందిస్తున్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంపెనీ ప్రతి నిధి చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న డ్రిప్ పరికరా లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, తమ కంపెనీ మేఘ కంపెనీ రైతులు నాన్ సబ్సిడీ అమౌ ంట్ కట్టిన వారం లోపల పరికరాలను రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఎవరైనా రైతులకు డ్రిప్ పరికరాలు కావాలంటే 9440433324, 9000854694 నంబర్‌కి సంప్రదించాలని లేకుంటే తమ కార్యాలయం వద్ద అయిన సంప్రదించవచ్చు అని తెలిపారు.

## కదంబ వనవాసినిదేవి అలంకారంలో శ్రీ భ్రమరాంబ అమ్మవారు



**పెదకాకాని, అక్టోబర్ 7 (జనస్వరం) :** మండల కేంద్రమైన పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో దసరా నవరాత్రుల ఐదో రోజు సోమవారం శ్రీ కదంబ వనవాసినిదేవి అలంకారంలో భ్రమరాంబ అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. నవరాత్రులు పర్వదినాలలో వివిధ ప్రత్యేక అలంకారాలలో శ్రీ భ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని ఆలయ ఉపకమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు. సోమవారం ఉభయదాతలుగా బోయపాటి వెంకటరమణ తదితరులు ప్రత్యేక పూజలలో చండీ హెూమాలలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య, ప్రాశన, మహన్యాస పూర్వక ఏకాథ రుద్రాభిషేకాలు, నవావరణార్చనలు తదితర పూజలు అర్చకస్వాములు నిర్వహించారు. సాయంత్రం శ్రీభ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు, ఆలయ ప్రదక్షిణ, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. మంగళవారం శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ మహాలక్ష్మిదేవిగా, దసరా నవరాత్రులలో అత్యంత పర్వదినమైన మూలా నక్షత్రం రోజున బుధవారం శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ సరస్వతీదేవి రూపంలో భక్తులను అనుగ్రహిస్తారని ఉపకమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు.

## పిఠాపురంలో బతుకమ్మ పండుగ



**పిఠాపురం, అక్టోబర్ 7 (జనస్వరం) :** నియోజకవర్గంలోనియు కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామంలో తెలంగాణలో చేసే బతుకమ్మ పండుగను ఉప్పాడ గాంధీనగర్‌లో బతుకమ్మ పండగలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ కూడా బతుకమ్మ పండుగలు చేయడంతో గ్రామస్తులు పెద్దలు పిల్లలు అందరూ కూడా ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏదైనా సంప్రదాయాలు మాత్రం ఒకటేనని బత్తి ఉంటే హిందూ మతం సంబంధించిన ఏ కార్యక్రమాన్నైనా ఎక్కడైనా జరుపుకొచ్చిన తెలియపరిచారు.

# అక్టోబర్ 1 నుంచి బయోడివర్సిటీపై అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏబీసీ సీఈఓ డా.కాకాని తరుణ్**




**విజయవాడ, అక్టోబర్ 7 (జనస్వరం) :** "వన్యప్రాణుల వారం" సందర్భంగా, అక్టోబర్ 1-7 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో బయోడీవర్సిటీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా అమరావతి బోటింగ్ క్లబ్ సీఈఓ డాక్టర్ తరుణ్ కాకాని హాజరయ్యారు. ఈ ముగింపు వర్క్‌షాప్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ వారి అధ్యక్షతన నిర్వహించారు. ఏపీఎస్‌బీబీ అధికారి గలీబ్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ హైదరాబాద్ డైరెక్టర్ ఫరీదా తంపాల్, శ్రీనివాస్ పసుపులేటి పాల్గొన్నారు. నేటి సంవత్సరం థీమ్ "ప్రజలు, గ్రహం, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణను అనుసంధానం చేయడం". ఈ సందర్భంగా సామాజిక స్పృహ కలిగినటువంటి కార్పొరేట్ లీడర్ తరుణ్ కాకాని అని, గతంలో అరుదైన జాతుల కోవకి చెందిన సోడర్ బ్యాక్ అటర్స్, రెడ్ ఎరెడ్ స్లైడర్ టర్టిల్ వంటి వన్య ప్రాణులను జిల్లా ఫారెస్ట్ అధికారులకి అప్పచెప్పటం అలాగే భవానీ ఐలాండ్‌లో ఉన్న బయోడీవర్సిటీ మాపింగ్ చెయ్యటంవంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బయోడీవర్సిటీ బోర్డు ఆఫీసర్ గాలీబ్ తెలిపారు. అనంతరం కాకాని మాట్లుడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ముఖ్యంగా నేటి యువత ఒక్కక్కరు 10 మొక్కలను నాటి వాటి సంరక్షణ చూసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెలికాన్ పక్షులు ఈటేటా పులికాట్ సరస్సు, కొల్లేరు సరస్సుకి వస్తుంటాయని, కానీ వాతావరణ మార్పుల వల్ల అవి రావటం తగ్గాయని, అర్ధంతర వర్షాలు, అకాల తుఫానులు ఎక్కువయ్యని, వీటన్నిటికీ కారణం మనిషి దురాశ అని, మితంగా అవసరాలను పరిమితం చేసుకుని "సస్టైనబుల్ లివింగ్" అలవర్చుకోవాలి. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని చెప్పారు. ఇండియన్ వైల్డ్‌ఫ్ ప్రొటెక్షన్ ఆక్ట్ 1972, ఇండియన్ ఫారెస్ట్ ప్రొటెక్షన్ అండ్ కన్సర్వేషన్ ఆక్ట్, బయోడీవర్సి ఆక్ట్ 2002 వంటి అంశాల మీద మాట్లాడి విద్యార్థుల్లో స్ఫూర్తిని రగిల్చారు. అనంతరం డబ్ల్యూడబ్ల్యూఎఫ్ డైరెక్టర్ ఫరీదా మాట్లాడుతూ ఏపీఎస్బీబీ వారికి, నాగార్జున యూనివర్సిటీకి, గతదశాబ్ద కాలంగా ఆంధ్రప్రదేశ్‌లో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ కార్యకలాపాలకి అండదండలు అందిస్తున్న కాకాని తరుణ్‌కి కృతజ్ఞతలు తెలిపి చిరు సత్కారం చేశారు.

## మన్యప్రాంత అభివృద్ధికి సహకరించండి

**- జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబును కోరిన జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు**



**చింతపల్లి, అక్టోబర్ 7 (జనస్వరం) :** మన్య ప్రాంత అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబును చింతపల్లి మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు కోరారు. ఆదివారం విశాఖ సబ్బవరం లోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల పార్టీ శ్రేణులతో కలిసి ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుజ్జిబాబు మన్యప్రాంత సమస్యలపై ఆయనతో చర్చించారు. అందులో భాగంగా అల్లూరి జిల్లా మన్య ప్రాంతంలో మారుమూలగిరి గ్రామాలకు రహదారి రవాణా సౌకర్యం అంతంత మాత్రంగా ఉండడంతో గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేందుకు డోలి మోతలే దిక్కుగా ఉందని, రహదారి రవాణా సౌకర్యాలతో పాటు, గ్రామాలకు కనీస మౌలిక వసతులు కల్పిస్తే మన్య ప్రాంతం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గత వైకాపా ప్రభుత్వం సంక్షేమం తోనే అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని, గత ప్రభుత్వం మన్య ప్రాంత అభివృద్ధిని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే మన్యం రహదారులకు మోక్షం కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రమేష్ బాబు మాట్లాడుతూ మన్యంలో నెలకొన్న సమస్యలపై ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, మరో మారు మన్యం సమస్యలపై పార్టీ అధినేతతో చర్చించి అభివృద్ధిపై చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంతల భాస్కరరావు, మాజీ సర్పంచ్ నాయుడు, సిందేరి మల్లేశ్వరరావు, వంతల శ్రీను, వంతల సందేశ్, చంటి, అజయ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు సుకన్య సమృద్ధి యోజన పథకం.. హర్షనీయం

**- బాలికల సుకన్య సమృద్ధి యోజనకు పట్టభద్రుల సంఘం ప్రోత్సాహం**

**- పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు**



**వేటపాలెం, అక్టోబర్ 7 (జనస్వరం) :** బాలికల భవిష్యత్‌కు చేయూత నిచ్చేందుకు, వారి చదువులు, వివాహాల నిమిత్తం, ఉపయోగకరంగా ఉండేలా, పోస్ట్ ఆఫీస్‌లలో బాలికా సమృద్ధి యోజన పథకం ప్రవేశపెట్టి, 7.5 శాతం వడ్డీ రేటుతో, 15 సంవత్సరాల పథకంగా ప్రవేశ పెట్టడం అభినందనీయమని, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు హర్షం వ్యక్తం చేశారు. వేటపాలెం ప్రాంత బాలికల ఉన్నత విద్య అభివృద్ధికి, మహిళలలో పొదు పుతత్వ పెరుగుదలకు, ప్రోత్సాహకంగా పట్టభద్రుల సంఘం వారు, వేటపాలెం పోస్టల్ డిపార్ట్మెంట్ స్టాఫ్, ఈ పథకం ప్రయోజనాలను, వేటపాలెం ప్రాంత మహిళలకు వివరించి, పథకాన్ని ప్రారంభించేందుకు 100 మందికి అవగాహన కల్పించారు. వీరి నూతన అకౌంట్స్ ప్రారంభ మొత్తం రూ.250ల చొప్పున, పట్టభద్రుల సంఘం వారు, ప్రోత్సాహకంగా ఇరవై అయిదువేల రూపాయల చెక్కును, సబ్ పోస్ట్ మాస్టర్ రేష్మాకి, సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అందజేశారు. ఈ సందర్భంగా పోస్ట్ మాస్టర్ రేష్మా మాట్లాడుతూ వేటపాలెం ప్రాంత బాలికల ఉజ్వల భవిష్యత్‌కు, పట్టభద్రుల సంఘ చేయూత, బాలికల తల్లి దండ్రులకు గుర్తుగా ఉండిపోతుందన్నారు. సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, బాలికల అభివృద్ధి, చదువు, జీవిత సాకారానికి ముడిపడి వున్న పథకం అయినందున, మహిళలు తమ ఆడ బిడ్డల పొదుపుకు, సహకారం, మార్గదర్శకం చేయుటకు, తమ వంతు సహకారం అందించామన్నారు. కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, చుండూరు మురళీ కృష్ణ, హరి ప్రసాద్, పూల శ్రీను, పోస్ట్ మాన్ సజ్జా రవి కుమార్, డాక్ సేవక్ కట్టా తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమంగా లారీలలో యదేచ్చగా రవాణా

**ఇసుక రవాణా సక్రమమా..? అక్రమమా..?**



**అమలాపురం, (జనస్వరం) :** ఉప్పలగుప్తం మండలం పెదగాడవెల్లిలో సుమారు వారం రోజులుగా ఐదు జెసిబిలు పదుల సంఖ్యలో లారీలతో ఇసుకను పక్క నియోజకవర్గం ముమ్మిడివరానికి యదేచ్చగా రవాణా చేస్తున్నా ఇసుక మాఫియా లారీల యజమానుల తరపున మీడియా సమావేశం నిర్వహించి లారీలతో ఇసుకను తరలిస్తున్నామని లారీలను నిలుపుదల చేసే హక్కు విలేకరులకు లేదని చెప్పడం గమనార్హం. మట్టి లేదా ఇసుక తరలింపునకు సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా లేదా? అనుమతులు ఉంటే రాత్రి వేళల్లో ఇసుక తరంచవలసిన అవసరం ఇసుక మాఫియాకు ఏమిటి? ఇసుకను తరలిస్తున్న లారిల యాజమానుల తరపున మీడియా సమావేశం నిర్వహించి తాము లారీల ద్వారా ఇసుక లేదా మట్టిని తరలిస్తున్నమని వారే వెల్లడించడం వారే స్వయంగా అక్రమంగా మట్టి లేదా ఇసుకను తరాలిస్తున్నమని బాహాటంగా ఒప్పుకున్నారు. విలేకర్లు నకిలియా అసలా అన్న విషయం పక్కనపెడితే ఇసుక మట్టి మాఫీయాను అడ్డుకోవడం మెచ్చుకోతగ్గ విషయం. ఇసుక మట్టి మాపే స్వయంగా తాము లారీలతో మట్టి లేదా ఇసుకను తరలిస్తున్నామని ఒప్పుకున్న విషయంపై సుమోటోగా కేసును స్వీకరించాలని పర్యావరణవేత్తలు జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయవాదులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విలేకరులను ముందుగానే బెదిరించిన లారీ ఓనర్ రెడ్డి శ్రీను

**- ఫార్మాలటీస్ తీసుకోవాలని పదే పదే విలేకరలకు బెదిరింపు**

**- నిరాకరించిన విలేఖరి మందపాటి వెంకటరమణ, శేఖర్, ఈ రోజు ఈ రోజులా ? ఉండదంటూ ముందుగానే బెదిరించిన లారీ ఓనర్**



**ముమ్మిడివరం, (జనస్వరం) :** ఉప్పలగుప్తం మండలం పెదగాడవల్లి గ్రామం నుంచి సుమారుగా గత వారం రోజుల నుంచి యదేచ్ఛగా లారీలపై అక్రమ ఇసుకను తరలిస్తున్న విషయాన్ని ముందుగానే ముమ్మిడివరం ఎమ్మార్వోకి విలేకరులు ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి జరుగుతున్న అక్రమ ఇసుక బాగోతం బట్టబయలు చేయాలని ప్రయత్నించిన విలేకర్‌పై కులంతో దూషించడమే కాకుండా, ఈ రోజు ఈ రోజులా ఉండదని బెదిరించిన ప్రకారం లారీతో మందపాటి వెంకటరమణను లారీ ఓనర్ రెడ్డి శ్రీను లారీతో గుద్దించారు.

## బాపట్ల జిల్లా మారుస్తారనేది అవాస్తవం

**ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**




**బాపట్ల, అక్టోబర్ 7 (జనస్వరం) :** బాపట్ల జిల్లా మారుస్తారనేది అవాస్తవమని, కొన్ని సోషల్ మీడియా, ఇతర గ్రూప్‌లలో, వస్తోన్న ఇలాంటి ఫేక్ న్యూస్‌లను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. టీడీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడే 30 జిల్లాలలో బాపట్ల జిల్లా లేదంటూ వస్తున్న ప్రచారం అసత్యమన్నారు. అటువంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల సహకారంతో, రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా ఉండేలా, బాపట్ల జిల్లాను అభివృద్ధి చేస్తామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జిల్లా ఎక్కడికి వెళ్ళదని, జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని, మెడికల్ కాలేజీని కూడా పూర్తి చేసి తీరుతామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ స్పష్టం చేశారు.

## సమర్ధవంతంగా విధులు నిర్వహించారు

**- జిల్లా ఎస్పీ వి.రత్న**

**- బదిలీపై వెళ్తున్న డిఎస్పీకి ఆత్మీయ వీడ్కోలు...**



**పుట్టపర్తి, అక్టోబర్ 7 (జనస్వరం) :** డీఎస్పీ శ్రీనివాసరావు విధి నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వహించారని, జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ కొనియాడారు. దిశా, పుట్టపర్తి ఇన్చార్జ్ డిఎస్పీగా విధులు నిర్వహించిన ఆవుల శ్రీనివాసరావు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆత్మీయ వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీగా సమర్థవంతంగా విధులు నిర్వహించడంతో పాటు పుట్టపర్తి ఇన్చార్జి డిఎస్పీగా బాగా పనిచేశారని, అంతేగాక ఏ పని అప్పగించిన వాటిని సమర్థవంతంగా నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకు వచ్చారన్నారు. భవిష్యత్తులో కూడా వీరు బాగా పనిచేసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ, డిఎస్పీ శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయ్ కుమార్,ఎస్బీ సీఐ బాల సుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐ వలి, ఎస్బీ ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

**- సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ**

**- ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**




**హిందూపురం, అక్టోబర్ 7 (జనస్వరం) :** గాజా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని వామపక్ష పార్టీల రాష్ట్ర పిలుపులో భాగంగా పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం సీపీఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య మాట్లాడుతూ గాజా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని "ప్రపంచశాంతి వర్ధిల్లాలని" యుద్ధం వద్దు శాంతి ముద్దు" అంటూ నినాదాలు చేశారు.దాదాపు 42,000 మంది పిల్లలు, మహిళలు ఈ యుద్ధం వల్ల చనిపోయారని నేటికీ ఇజ్రాయిల్ ఈ యుద్ధాన్ని ప్రారంభించి సంవత్సరం అయిందని వామపక్ష పార్టీల రాష్ట్ర పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి బాబు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు సమీవుల్లా, గంగాధర, కమల్ భాష, నౌషాద్, సహాయ కార్యదర్శులు ముత్యాలప్ప, జిలాన్, లింగప్ప, జియ, కిరణ్, చాంద్ భాషా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సహాయ సహకారాలు ఎనలేనివి

**ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి కృతజ్ఞతలు**



**పుట్టపర్తి, అక్టోబర్ 7 (జనస్వరం) :** నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నుంచి సేకరించిన రూ. 43 లక్షల విలువచేసే 71 టన్నుల ఆహార ధాన్యాలను మైలవరం, గన్నవరం నియోజకవర్గాల్లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వయంగా వరద బాధితులకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మైలవరం నియోజకవర్గంలోని కొత్తూరు, తాడేపల్లి, వేమవరం గ్రామాల్లో ఈ ఆహారపు బియ్యం బస్తాలను ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వరద బాధితులకు అందజేశారు. అదేవిధంగా గన్నవరం నియోజకవర్గంలోని పాతపాడు, పినయనవరం, అంబాపురం గ్రామాల్లో ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో వరద బాధితులకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బియ్యం బస్తాలను అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వారికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు పిలుపుమేరకు వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన నియోజకవర్గం ప్రజల సహాయ సహకారాలు ఎనలేనివని వారు కొనియాడారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలు..

**సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి**



**తిరుమల, అక్టోబర్ 7 (జనస్వరం) :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం రాత్రి సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి విహరిస్తున్నారు. కాళీయ మర్దనం అవతారంలో విహరిస్తూ భక్తులకు స్వామివారు దర్శనమిస్తున్నారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. తిరుమల మాడవీధులు భక్తులతో కిక్కిరిసిపోయాయి. గోవింద నామస్మరణలతో తిరుమల గిరులు మార్మోగుతున్నాయి.

## నూతన ఎంపీడీఓను కలిసిన దోసపాడు టీడీపీ నేతలు



**దెందులూరు, అక్టోబర్ 7 (జనస్వరం) :** దెందులూరు ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన కే శ్రీదేవిని సోమవారం దోసపాడు గ్రామ టీడీపీ నేతలు గోరింక ఏసోబు, మేడూరి వెంకటేశ్వరరావు, నెరుసు గంగరాజు, బొల్లేరాము, అత్తులూరి శ్రీను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు.

Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.